## గ్రాఫిక్స్ కాదు... గ్రాండ్ ప్యాలెస్!

ఇక్కడ కనిపిస్తున్న చిత్రాన్ని చూడగానే ఏదో గ్రాఫిక్స్‌లో నిర్మించిన రాజుల కాలపు నగరంలా అనిపిస్తుంది కదూ! కానీ బ్యాంకాక్ వెళితే నిజంగానే ఈ దృశ్యాన్ని చూడవచ్చు. ఈ రాయల్ గ్రాండ్ ప్యాలెస్ కాంప్లెక్స్ మలిసంజె తర్వాత ఇలా దీపకాంతుల్లో దేదీప్యమానంగా దర్శనమిస్తుంది. 1782లో నిర్మించిన ఈ భవన సముదాయం దాదాపు 200 ఏండ్ల పాటు థాయ్ సామ్రాజ్యానికి ప్రధాన కేంద్రంగా ఉంది. ఇందులోనే ప్రఖ్యాత ఎమరాల్డ్ బుద్ధ టెంపుల్ కూడా ఉంటుంది.

